





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 13 జనవరి 2026 - పేజీలు 10


# మారని మున్సిపల్ అధికారుల తీరు

- ఇష్టారాజ్యంగా సానిటరీ ఇన్స్పెక్టర్ల వ్యవహార శైలి
- మంత్రి ఆదేశాలు సైతం బేఖాతరు
- లోపా భూయిష్టంగా పారిశుధ్యం



తెనాలి, మేజర్ న్యూస్ : మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ల పనితీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తూ మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, కమీషనర్ రామా అప్పలనాయుడులు పర్యటనల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ల పనితీరులో అనేక లోపాలు బయటపడ్డాయి. గత కొద్దినెలల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టణంలోని కొత్తపేట ప్రాంతంలో పర్యటించారు. ఆ ప్రాంతంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడం, మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకోవడం మంత్రి పరిశీలనలో బహిర్గతమయ్యాయి. దీంతో సదరు శానిటరీ

2లో

"గత కొద్ది రోజుల క్రితం మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు పట్టణంలోని గంగానమ్మపేటలో పర్యటించారు. ఆ పర్యటనలోనూ పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో సదరు శానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు ఇద్దరు వార్డు శానిటరీ సెక్రటరీలు , మేస్త్రీలకు మెమో జారీ చేశారు. ఈ శానిటరీ ఇన్స్పెక్టర్ బదిలీ వర్కర్ల విషయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి."



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు

- పీజీ ఆర్ఎస్ కు 360 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజలకు రెవెన్యూ అంశాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరం వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్ నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, గుంటూరు రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు,మండలాల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గ్రామ స్థాయి రికార్డులతో హాజరై ప్రజలు నుంచి అర్జీలకు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలను అంశాల వారీగా నమోదు కు నాలుగు కౌంటర్‌లను

2లో

## తెనాలిలో ఆధ్యాత్మిక అద్భుతం జరిగి దశ వసంతాలు పూర్తికావస్తున్నది

గణపతి సచ్చిదానంద స్వామీజీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి అంటే ముందుగా గుర్తుకు వచ్చేది రామకృష్ణ కవి ఇదే విషయాన్ని పురాణాలు చెబుతున్నాయని పూజ్య గురుదేవులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మీడియాతో తమ అనుభవాలు పంచుకున్న సందర్భంగా పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు

2లో

## వివేకానంద జీవితం.. యువతకు మార్గదర్శకం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : వివేకానంద జీవితం యువతకు మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేడుకలను సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వివేకానంద చిత్ర పటానికి



2లో



## కాకాని శివాలయంలో సంక్రాంతి సంబరాలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానిలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తెలుగు సాంప్రదాయ వాతావరణము ప్రతిబింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా బుధవారము భోగి పండుగ రోజున దేవస్థానములో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉదయం గం. 5.00 లకుభోగి మంటలు 7.00గం. లకు విశేష గోపూజ మహెూత్సవము, గం. 9.00 గం.లకు పొంగళ్ళు చేయుట మధ్యాహ్నం గం. 3.00 లకు మహిళలకు ముగ్గులు పోటీలు

2లో

## పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సంజన సింహా నియామకం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సంజన సింహాను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఇక్కడ జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సూరజ్‌ను ఇటీవల బదిలీ చేయడంతో తెనాలి జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న సంజన సింహాను పల్నాడు జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిగా పరిపాలనా అనుభవం ఉన్న ఆమెకు కీలక శాఖల నిర్వహణలో అవగాహన ఉందని అధికారులు పేర్కొంటున్నారు.



# మారని మున్సిపల్ అధికారుల తీరు

మొదటి పేజీ తరువాయి

ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అయితే దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయంపై చర్యలు తీసుకోకవడానికి పలు కారణాలు ఉన్నట్లు వినిపిస్తోంది. శానిటరీ ఇన్స్పెక్టర్లపై అరకొర చర్యలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పని తీరు మార్చుకోవాలని ఆదేశించినా వాటినీ బేఖాతరు చేస్తూ ఆదేశాలు తమకు కాదులే అన్నట్లుగా నిర్లక్ష్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. జిల్లాలో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ తెనాలి పట్టణంలో 40 వార్డులు ఉన్నాయి. వీటిని తొమ్మిది శానిటేషన్ డివిజన్లుగా విభజించారు. ఒక్కో డివిజన్ లో పారిశుధ్య పనుల పర్యవేక్షణకు శానిటరీ ఇన్స్పెక్టర్లను నియమించారు. ఈ నియామకంలోనూ ఉన్నతాధికారులు లోపభూయిష్టంగా వ్యవహరిస్తూ తమకు అనుకూలంగా ఉన్నవారికే అందలం అన్న చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తెనాలి మున్సిపల్ ప్రజారోగ్య విభాగంలో ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. వీరితో పాటు మరో నలుగురు హెల్త్ అసిస్టెంట్లను ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్లుగా నియమించారు. వీరికి డివిజన్ కేటాయింపులలోనూ అధికారులు చేతివాటం చూపడంతో పాటు, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. శానిటరీ ఇన్స్పెక్టర్లలో ఇద్దరికీ ఒక్కో డివిజన్ బాధ్యతలు అప్పగించారు. మరో శానిటరీ ఇన్స్పెక్టర్ కు బాధ్యతలు అప్పగించ లేదు. ఆ స్థానంలో సెక్రెటరీ బాధ్యతలు అప్పగించి మమ అనిపించారు . దీంతో ఆమె కార్యాలయానికి వచ్చి పని వేళల్లో కార్యాలయంలోనే కాలక్షేపం చేసి వెళుతున్నట్లు చెబుతున్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లుగా ఉన్నవారికి బాధ్యతలు అప్పగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. హెల్త్ అసిస్టెంట్లలో తమకు నచ్చిన వారికి కీలక డివిజన్లు కేటాయించారన్న విమర్శలు ఉన్నారు. శానిటరీ డివిజన్ల కేటాయింపులోనూ అధికారుల తీరుపై కొందరు కౌన్సిలర్లు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కౌన్సిల్ సమావేశాల్లోనూ పలువురు కౌన్సిలర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ల తీరుపై ప్రశ్నిస్తున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కీలక డివిజన్లు హెల్త్ అసిస్టెంట్లకు కేటాయించడం, కేటాయించిన వారిని రబ్బర్ స్టాంపులుగా పెట్టి తమకు అనుకూలమైన వారితో వ్యవహారాలు కొనసాగిస్తున్నారనీ సర్వత్రా అసంతృప్తి నెలకొంది. శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఒక్కో డివిజన్ కేటాయించి హెల్త్ అసిస్టెంట్లలో కొందరికి రెండు డివిజన్లు కేటాయించడంలో అధికారుల స్వప్రయోజనం కోసమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నిబంధనలకు తిలోదకాలు..

పట్టణంలో పారిశుధ్య మెరుగుదలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ బాధ్యతలు చూడాల్సి ఉంది. ఇందులో హెల్త్ అసిస్టెంట్లు జనన, మరణ అర్జీలపై విచారణ జరపాల్సి ఉంది. అయితే ఓ డివిజన్ లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చూస్తున్న అధికారి గత కొద్ది రోజులుగా విధులకు రావడం లేదు. సదరు అధికారి విచారించాల్సిన మరణ ధ్రువీకరణ పత్రాల విచారణకు శానిటరీ సూపర్ వైజర్ మరణించిన వారి ఇళ్లకు వెళ్లి లాబియింగ్ జరిపినట్లు తెలుస్తోంది. వాస్తవానికి హెల్త్ అసిస్టెంట్ స్వయంగా విచారణ చేయాల్సిన బాధ్యత ఉండగా కింద స్థాయి సిబ్బంది విచారణ జరపడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనగా చెబుతున్నారు. సదరు విచారణలోనూ హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది ముడుపులు లేనిదే పనిచేయడం లేదన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే డివిజన్ లో గత కొద్ది నెలల క్రితం జారీ చేసిన ఓ మరణ ధ్రువీకరణ పత్రం విమర్శలకు దారి తీసింది. దీనిపై మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారి జిల్లా ఉన్నతాధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. అయినప్పటికీ అధికారి తీరులో ఎటువంటి మార్పు రాలేదన్న వాదనలు ఉన్నాయి. మరణ ధ్రువీకరణ అర్జీల దర్యాప్తులను శానిటరీ సూపర్ వైజర్ కు ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారులకు కావాల్సిన పనులను చక్కదిద్దడంలో ఈయన సిద్ధహస్తుడుగా పేరుంది. ఇదిలా ఉండగా గత నెలలో మరణ ధ్రువీకరణ విచారణపై మరో హెల్త్ అసిస్టెంట్ తమ క్రింది స్థాయి సిబ్బంది నీ పంపడం చర్చనీయాంశంగా మారింది. ఆ వ్యక్తి విచారణకు వెళ్లి నగదు డిమాండ్ చేసినట్లు సమాచారం. విషయం సదరు హెల్త్ అసిస్టెంట్ కు తెలియడంతో వెంటనే పరిస్థితి చక్కదిద్దినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో కాసులు లేనిదే పనులు జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబును విచారణ కోరగా మరణ ధ్రువీకరణ విచారణకు హెల్త్ అసిస్టెంట్లు హాజరు కానీ పరిస్థితి ఉంటే క్రింది స్థాయి సిబ్బందిని పంపించి ఉంటారు. విచారణ జరిపి వాస్తవాలు పరిశీలిస్తామన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరులో నగదు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి రాలేదన్నారు.



# తెనాలిలో ఆధ్యాత్మిక అద్భుతం జరిగి దశ వసంతాలు పూర్తికావస్తున్నది

మొదటి పేజీ తరువాయి

గ్రామంలో వేంచేసి ఉన్న అవధూత దత్త పీఠం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో సంక్రాంతి ఆధ్యాత్మిక వేడుకలుకొనసాగుతున్న క్రమంలో రెండవ రోజైన సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. 10 సంవత్సరాల క్రితం, తన వద్దకు వచ్చిన, ఈ ప్రాంత ఆంజనేయ భక్తుడు, తెనాలిలో కార్యక్రమం చేయాలని కోరగా, లక్ష మందితో హనుమాన్ చాలీసా చేయాలన్న తమ సంకల్పం చెప్పడం జరిగిందని, ఆ తరువాత తెనాలిలో తన సంకల్పం అద్భుతమైందన్నారు. అద్భుతానికి, ఓ జ్ఞాపకంగా భవ్యమైన దివ్యమైన ఆంజనేయ స్వామి దేవాలయం ఏర్పాటు చేయాలని సంకల్పించామని అన్నారు. గడచిన అద్భుతాన్ని ప్రతి సంవత్సరం జనవరి 31న ఓ ఆధ్యాత్మిక వేడుకగా గుర్తు చేసుకుని ఆ స్ఫూర్తి సంకల్పంతో మరిన్ని ఆధ్యాత్మిక సేవలకు త్యాగాలు చేసే భక్తులు ముందుండాలని సూచించారు. ఆంజనేయ ఆలయనిర్మాణ ట్రస్ట్ బోర్డుసభ్యుడు హనుమాన్ భక్తుడు వుప్పల వరద రాజులు మాట్లాడుతు స్వామీజీ సంకల్ప సాధనకు తన వంతుగా, భక్తులను సమీకరించి, ఆంజనేయుని ఆలయం నిర్మాణంలో శక్తిమేవ సేవ చేస్తామన్న భావనను వరదరాజులు వ్యక్తం చేశారు. ఈనెల 17 వరకు స్వామీజి సమక్షంలో నిర్వహించే ఆధ్యాత్మిక సేవలలో పాల్గొనే అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంక్రాంతి ఆధ్యాత్మిక వేడుకల కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం.. యువతకు మార్గదర్శకం

మొదటి పేజీ తరువాయి

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత ఆధ్యాత్మిక, తాత్విక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్నారు. యువతకు శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని అందించిన మహోన్నత ఆలోచనవేత్త అని పేర్కొన్నారు. "మేలుకో .. లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు" అనే వివేకానందుని సూక్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం పెంపొందాల్సిన అవసరం ఉందని, దీనికి స్వామి వివేకానందుని బోధనలు పునాదిగా నిలుస్తాయని తెలిపారు. యువత అంతా ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు,పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయంలో సంక్రాంతి సంబరాలు

మొదటి పేజీ తరువాయి

సాయంత్రంగం. 4.00 లకు చిన్నారులకు భోగి పండ్లు పోయుట.

**కాకాని శివాలయములో సంక్రాంతి సంబరాలు**

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకానిలో వేం చేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తెలుగు సాంప్రదాయ వాతావరణము ప్రతిబింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా బుధవారము భోగి పండుగ రోజున దేవస్థానములో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉదయం గం. 5.00 లకుభోగి మంటలు ఉదయం గం. 7.00లకు విశేష గోపూజ మహోత్సవము ఉదయం గం. 9.00 లకు పొంగళ్ళు చేయుట మధ్యాహ్నంగం. 3.00 లకు మహిళలకు ముగ్గులు పోటీలు సాయంత్రంగం. 4.00 లకు చిన్నారులకు భోగి పండ్లు పోయుట. 14.01.2026 బుధవారము భోగి పండుగ రోజు ఉదయం గం.8.30 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, కొమ్ముదాసులు, బ్యాండ్, సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలియజేసినారు. సంక్రాంతి పండుగ రోజున 15.01.2026 గురువారము సంక్రాంతి పర్వదినముఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదరు అవకాశమును వినియోగించుకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు

14.01.2026 బుధవారము భోగి పండుగ రోజు ఉదయం గం.8.30 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, కొమ్ముదాసులు, బ్యాండ్, సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలియజేసినారు. సంక్రాంతి పండుగ రోజున 15.01.2026 గురువారము సంక్రాంతి పర్వదినముఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదరు అవకాశమును వినియోగించుకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు. మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు . రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి, మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కారిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి – వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలు, నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ మరియు ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలపై అర్జీలు స్వీకరించారు.

## పీజీఆర్ఎస్‌కు 360 అర్జీలు...

సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో రెవెన్యూ, నాన్ రెవెన్యూ అంశాలపై ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 360 అర్జీలు అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, అర్జీలను డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, లక్ష్మి కుమారి, చంద్రముని ప్రజల స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సాధికారిత అధికారి ప్రసూన, జిల్లా వైద్యానికి శాఖ అధికారిణి డా. విజయలక్ష్మి, మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యర్రగుంట నాముల్లోని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**తహశీల్దార్ కు వినతిపత్రం అందించిన సిపిఐ నాయకులు**

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని యర్రగుంట నాముల్లో ఇళ్ళు నిర్మించుకొని 15 ఏళ్ళుగా నివసిస్తున్న పేదలకు నివేశన పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బాధితులతో కలిసి సిపిఐ నాయకులు దాచేపల్లి డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు నారాయణపురం లోని సిపిఐ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నివేశన స్థలాల లబ్ధిదారులతో కలిసి సిపిఐ నాయకులు నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణా రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని యర్రగుంట నాముల్లోని ప్రభుత్వ స్థలం లో ఇళ్ళు వేసుకుని గత 15 ఏళ్ళుగా నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గతం లో అనేక మార్లు తహశీల్దార్ కు వినతి పత్రాలు అందించిన, అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. మూడు ప్రభుత్వాలు మారినా భూమి లేని పేదలకు పట్టాలు ఇవ్వాలని మొరపెట్టుకున్న వారి గోడు ఇటు అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోలేదని రమణారెడ్డి ఆరోపించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక వేత్తలకు 99 పైసలకే ఎకరం భూమి ఇస్తామంటున్నారు గానీ పేదలకు సెంటు భూమి ఇవ్వడానికి మనసు రావడం లేదని విమర్శించారు. పేదలకు మూడు సెంట్లు స్థలం, గృహ నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికైనా అధికారులు పేదలు ఉంటున్న యర్రగుంట కాలనీ ని సందర్శించి అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని, నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ని కలిసి ఇళ్ల పట్టాలు కోసం విజ్ఞప్తి చేయడం తో పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బ్రహ్మయ్య కు వినతి పత్రం అందించారు. ఈఅబశ్రీశ్రీ కార్యక్రమం లో సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్, కొమెర వెంకట్రావు, తెలనాకుల సత్యనారాయణ, వేముల వెంకటరెడ్డి, పత్తిపాటి నాగరాజు, మురికిపూడి సర్వయ్య, రేవూరి రాములు, లంకా శాంతి ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు, మహిళలు

# ఎంఏఎం లా కాలేజీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు






**రొంపిచర్ల రూరల్ మేజర్ న్యూస్:** రొంపిచర్ల లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మామ్ విద్యాసంస్థల చైర్మన్ పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నరసరావుపేట మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేదరమెట్ల రామశేష గిరిరావు జివి సుబ్బారావు రామినేని ప్రసాద్ రావు నాగిరెడ్డి జగ్గారావు వెంకటరత్నా రెడ్డి చక్రధర్ రెడ్డి మరియు లా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కందులు వీర బ్రహ్మం హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో మెదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ పేదలు మహిళలు వృద్ధులు ఈ సంస్థ సేవలు ఉపయోగించుకొని న్యాయం పొందాలని సూచించారు న్యాయ సమస్యలు ఉన్నవారు భయపడకుండా అధికారులు సంప్రదించి చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలి అని తెలియజేశారు. దాంతో పాటుగా చట్టం ముందు పండితుడైన పామరుడైన సామాన్య ప్రజలైన నాయకులైన ఎలాంటి వారైనా నాయ్యం, చట్టం ముందు అందరూ సమానులే అని తెలిపారు.

# తెనాలిలో దొంగల స్వైరవిహారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో దొంగలు రెచ్చిపోయారు. ఆదివారం అర్ధరాత్రి తెనాలి పరిధిలో ఆరుచోట్ల చోరీకి యత్నించారు. ఒకే రోజు వరుస సంఘటనలతో తెనాలి ప్రాంతంలో కలకలం రేగింది. పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు స్వైర విహారం చేశారు. బ్యాంకు తో సహా ఆరు చోట్ల చోరీకి ప్రయత్నించారు. స్థానిక మారిసుపేట ఏపీ గ్రామీణ బ్యాంక్ తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. లాకర్లు ఓపెన్ కాకపోవడంతో వెను తిరిగారు. అలాగే చెంచుపేటలోని మద్యం దుకాణంలో, బాలాజీ రావు పేటలో మరో రెండు దుకాణాల్లో చోరీకి విఫల యత్నం చేశారు. చివరికి ఆటోనగర్‌లోని రెండు దుకాణాల్లో రూ.80 వేలు చోరీ చేశారు. సమాచారం అందుకున్న త్రీ టౌన్ సిఐ ఎస్ సాంబశివరావు బ్యాంక్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీపంలోని సీసీ కెమెరాలలో దొంగల విఫల యత్నం నమోదయిందని, త్వరలోనే దుండగులను పట్టుకుంటామన్నారు. పండుగ పర్వదినాలలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నగదు, విలువైన ఆభరణాలు నమ్మకం కల వ్యక్తుల వద్ద కానీ, బ్యాంకులో కానీ భద్రపరుచుకోవాలన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నూతన సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు, కార్యదర్శులు, శాఖాధిపతులతో సోమవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ లు వర్చువల్ గా పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సేవల మెరుగుదల, రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (జిఎస్డిపి), పది సూత్రాలు, ఆదాయార్జన శాఖల పనితీరు సమీక్ష, వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు పురోగతి, ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ (పిపిపి) సహిత పెట్టుబడి ప్రతిపాదనల సమీక్ష, ఆర్టీజీఎస్ ద్వారా శాఖల ఫైళ్ళ పరిష్కార స్థితి, డిజిటల్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి ఆన్లైన్ సేవలు, రెవెన్యూ శాఖ కార్యకలాపాలు, పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ, రెవిన్యూ సమస్యల పరిష్కారం, భూమి సర్వే మరియు 'వికసిత్ భారత్ రోజగార్, అజీవికా మిషన్ (గ్రామీణ)' పథకం ఎజెండాగా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు

**– ఘనంగా కెరీర్ గైడెన్స్ అవగాహనా సదస్సు**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీ స్వామి వివేకానం దుని 162 వ జయంతి వేడుకలను మరియు విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ సదస్సును ఘనంగా నిర్వహించి నట్లు ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియ చేశారు. విద్యార్థు ల కోసం ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ సదస్సు లో సమగ్రశిక్షా అభియాన్ పల్నాడు జిల్లా ప్రత్యేకాధికారి రేవతి మాట్లాడుతూ యువత లో స్ఫూర్తిని నింపి, తన మోటివేషన్ ప్రసంగాల ద్వారా ప్రపంచం వ్యాప్తంగా ఖ్యాతిని గడించి, సమాజంలో సామజిక మార్పునకు కృషిచేసిన మహనీయుడు స్వామి వివేకానందని పేర్కొ న్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ స్వామి వివేకానందుని జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటూ యువత ఆదర్శంగా తీసుకునేందుకు ఆయన అర్హుడని, తన సూక్తుల ద్వారా సమాజాన్ని మరియు మనుష్యులను ఎంతో ప్రభావితం చేశారని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో ముందుగా కార్యక్రమ ముఖ్య అతిధి రేవతి చే కళాశాలలోని స్వామి వివేకానందుని విగ్రహానికి పూలదండ వేసి ఆయనను స్మరించుకోవడం జరిగిందని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ తెలియ జేసారు. ఈ కెరీర్ గైడెన్స్ మరియు వివేకానందుని జయంతి కార్యక్రమం లో 356 మంది బి.టెక్ విద్యార్థులు, వివిధ డిపార్ట్మెంటుల విభాగాదిపతు లు, బోధన మరియు బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోనే ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవు తాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 13 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 25 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ వేంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.



# సంక్రాంతి అంటే రైతుల పండుగ



## విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి విశిష్టతను ప్రతిబింబించే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలు, జానపద నృత్యాలతో చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా యూనివర్సిటీ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ "సంక్రాంతి అంటే రైతుల పండుగ" అని పేర్కొన్నారు. పంట కోసిన ఆనందంలో రైతు ప్రపంచం ఉండే కాలం ఇదని చెప్పారు. మన పండుగల్లో అపారమైన శాస్త్రీయత, సంప్రదాయం, సామాజిక ఐక్యత దాగి ఉందని, విద్యార్థులు వాటి అర్థాన్ని తెలుసుకోవాలని సూచించారు.

**కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం..**

సంక్రాంతి సంబరాలతో విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసి అందరినీ ఆకట్టుకున్నారు. గోమాత పూజలు, పొంగల్ వంటలు, భోగి పళ్ల పంపిణీ, చెరుకుగడల అలంకరణ, రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, బొమ్మల కొలువుల వంటి ఆయా కార్యక్రమాలతో పండుగ సందడి నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి నృత్యాలు, జానపద గీతాలు ఆకట్టుకున్నాయి. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, డోలు--సన్నాయి వాయిద్యాలు పండుగ శోభను మరింత పెంచాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్ ప్రొఫెసర్ పి. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవ సేవకు బల్లకట్టు అందజేత

**పెదకాకని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవమునకు వినియోగించుటకు గుంటూరు వాస్తవ్యులు కొరిటాల ఉదయ వెంకట రమణరావు సుజాత లక్ష్మీ దంపతులు వారి కుమారులు యోగా శ్రీరామ్, హేమంత్‌లతో కలిసి షుమారు 10లక్షలు విలువ కలిగిన 30X15 సైజు కలిగిన ఫంట్ (బల్లకట్టు) సోమవారము ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు ప్రత్యేక పూజలు అనంతరము ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ద్వారా దేవస్థానమునకు అప్పగించినట్లు తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ వివిధ అభివృద్ధి పనులకు, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారములు అందిచవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## కోడి పందాల ముసుగులో జరిగే విష సంస్కృతిని ఆపండి

### జన చైతన్య వేదిక




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో నేడు హైకోర్టు తీర్పులను లెక్క చేయకుండా రాజకీయ నేతలు కోడిపందాలు పేరుతో గుండాట, జూదం, బెట్టింగ్ లను ప్రోత్సహిస్తూ యువతలో విష సంస్కృతిని నింపటాన్ని ఆపాలని, బరులను ఏ రాజకీయ నేత ప్రారంభించడానికి ముందుకు రావద్దని పోలీస్ యంత్రాంగం స్వతంత్రంగా, స్వేచ్ఛగా పనిచేసే హైకోర్టు తీర్పులను అమలు చేయాలని జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈనెల 12వ తేదీ గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో కోడిపందాలు, జూదం, బెట్టింగ్ నిర్వహణల పై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ తెలుగు ప్రజల సంస్కృతికి దర్పణంగా ఉండాల్సిన సంక్రాంతి పండుగలో కోడిపందాలు, జూదం, బెట్టింగ్ లు, గుండాట లాంటి విష బీజాలను నాటుతున్నారని అన్నారు. రాజకీయ నేతలు కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున బరులను, క్యాసినో స్థాయిలో నిర్వహిస్తూ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గోదావరి జిల్లాలలో, కృష్ణ, గుంటూరు లలో కోడిపందాలు ఎక్కువగా జరుగుతున్నాయని, జంతు హింసా నిరోధక చట్టం 1960, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం 1974 ను పోలీస్ యంత్రాంగం ఏమాత్రం వినియోగించడం లేదన్నారు. అభ్యుదయ రచయిత సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ , ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ రాజ్యం జోక్యం చేసుకోకపోవడం వలన కోడిపందాలు, జూదం, బెట్టింగ్ లాంటి విష సంస్కృతి పెరుగుతుంద న్నారు. న్యాయస్థానాల తీర్పులను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో నేటి ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఈ చర్చా గోష్టి లో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.వి చలపతిరావు, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షులు వుగ్గం సాంబశివరావు, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ వి. సింగరావు, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి, ప్రముఖ సైకాలజిస్ట్ అడపా వేణుగోపాల్, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## వివేకానంద ఆశయాలను పుణికిపుచ్చుకోవాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద ఆశయాలను నేటి యువత పుణికిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలో స్వామి వివేకానంద జయంత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుకు శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొని, మెయిన్ రోడ్డులో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. అనంతరం బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి జరిగిన వేడుకల్లో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సురక్షిత ప్రయాణానికి - హెల్మెట్ తప్పనిసరి

### - మంగళగిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. బాలకృష్ణ

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సురక్షిత ప్రయాణానికి – హెల్మెట్ తప్పనిసరి అని మంగళగిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. బాల కృష్ణ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా మంగళగిరిలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ధరించాలని, తద్వారా ప్రమాదాలలో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడుటకు అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది బాధితులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. హెల్మెట్ అనేది కేవలం ఒక చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, అది ఒక ప్రాణరక్షణ కవచం అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు, హెల్మెట్ తలకు తగిలే దెబ్బ తీవ్రతను తగ్గిస్తుందని, మెదడుకు గాయం కాకుండా రక్షిస్తుందన్నారు. హెల్మెట్ పెట్టుకోవడానికి పట్టే ఆ ఒక్క సెకను మీ జీవితకాలపు భద్రతను నిర్ధారిస్తుందన్నారు. జరిమానాల నుండి తప్పించుకోవడానికే కాకుండా, "మీ కుటుంబం కోసం, మీరు క్షేమంగా ఇంటికి చేరుకోవడాని హెల్మెట్ ధరించండి" అని పిలుపునిచ్చారు. హెల్మెట్ ధరించే వారు హెల్మెట్ బెల్టును విధిగా అమర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, వాహన డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటీయు విద్యార్థుల జాతిసమైక్యతా నడక "దర్గా టు దుర్గా"



**పెదకాకాని మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ విద్యార్థులు 15వ జాతిసమైక్యత నడక "దర్గా టు దుర్గా"ను నిర్వహించారు. హజరత్ కాలేషా మస్తాన్ దర్గా వద్ద ట్రాఫిక్ డిఎస్పీ బి.శ్రీనివాసరావు జెండా ఊపి వివిఐటియు సమైక్యతా నడకను ప్రారంభించారు. గుంటూరులోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా నుండి జైన్ టెంపుల్, దోలాస్ నగర్ చర్చి మీదుగా విజయవాడ దుర్గ గుడి వరకు 33 కి.మీ. మేర సాగిన ఈ నడకలో విశ్వ విద్యాలయంకు చెందిన మూడువేలమంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి విభాగాల క్యాడెట్స్ పాల్గొన్నారు. మార్గ మధ్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలలో విద్యార్థులు ప్రత్యేకపూజలు, ప్రార్థన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసీఈ విభాగం అధ్యాపకేతర ఉద్యోగి నంబూరి మణికుమార్ రాణి రుద్రమదేవి వేషధారణలో ఆకట్టుకున్నాడు. విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేషస్పందన లభిస్తున్నదని అన్నారు. దృఢసంకల్పంతో అనుకున్న పని మొదలు పెడితే లక్ష్యాన్ని సాధించగలమన్న నమ్మకం ఈ నడక అందిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో ఐక్యమత్యం పెంపొందించి సమైక్యత చాటేందుకు ఈ నడక దోహదపడుతుందని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరచేలా విద్యార్థులకు ఈ నడక తోడ్పడుతున్నదని అన్నారు. యువత దేశంపట్ల భక్తిభావంతో మెలగాలని వివేకనందుని స్ఫూర్తితో లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

## పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో అగ్రస్థానం

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీలో గుంటూరు జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఐ.వి.ఆర్.ఎస్ సర్వేలో రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే అగ్రస్థానంలో నిలవడం శు భసూచకం. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మార్గదర్శకత్వం, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ప్రణాళికతో ప్రభుత్వ సూచనల మేరకు రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఉన్నత అధికారులతో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు అధిగమిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించారు. అన్ని మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో రెండు రోజులు పర్యటించి రైతులకు అందించడంలో చొరవ చూపించారు.

## సెయింట్ ఆన్స్ మనోవికాస్ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం శారదా కాలనీ మల్లికార్జున పేట లోని సెయింట్ ఆన్స్ మనోవికాస్ కేంద్ర ప్రత్యేక అవసరాల బాల బాలికల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు అతిథులు పాఠశాలలో సందడి చేశారు. రంగవల్లులు, చిన్నారుల వేషధారణలు, భోగి మంటలు, సాంప్రదాయ వంటకాలు, గాలిపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రెడ్డిపాలెం మాజీ ఎంపీటీసీ కొండ శివమ్మ కృష్ణారెడ్డి, ఎన్జీవో కొచ్చర్ల శ్రీ దుర్గ, బిజెపి నాయకులు కోలా రేణుక, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఐడా, సిస్టర్ రాణి, ఉపాధ్యాయులు జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నేషనల్ అప్రెంటీస్ మేళా



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నేషనల్ అప్రెంటీస్ మేళా సోమవారం నిర్వహించారు. ఈ మేళాకు అమరరాజా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, పెప్సీ, ఎంఎస్సార్ ఎఫికసీ మరియు వరుణ్ మోటార్స్ వంటి కంపెనీలు హాజరయ్యాయి. మొత్తం 50 మంది విద్యార్థులు పాల్గొనగా, 150 వేకెన్సీ పొజిషన్స్ ఉండగా, 42 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ అప్రెంటిస్ మేళా విజయవంతంగా ముగిసినట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వరులు తెలిపారు.

## జనత వారధిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన బిజెపి మండల నాయకులు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులకు వినిపించి తద్వారా సమస్యను పరిష్కరించేందుకు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా వారధి లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు . . మండల పరిధిలోని గ్రామాల్లో పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న ప్రజలు బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతావారధి లో తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో జనతా వారధిలో అర్జీలు స్వీకరించి నట్లు బీజేపీ సీనియర్ నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజల నుంచి అర్జీ లను స్వీకరించిన కార్యక్రమంలో కె. జోగేంద్ర ప్రసాద్, ఏ,వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



**తెనాలి, మేజర్ న్యూస్ :** భారతదేశ గొప్పతనాన్ని నూటముప్పై సంవత్సరాల క్రితమే నలుదిశలు చాటి చెప్పటంతోపాటు, యువతకు స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జగ్గడిగుంటపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో మేరా యువభారత్ సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు అడపా సంపత్ రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే మన దేశానికి అతి పెద్ద బలమని, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు తన ప్రసంగాలతో నవతరానికి వివేకానంద దిశానిర్దేశం చేశారని, లక్ష్య సాధనలో ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సాయి మంగావెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి సుధాకర్, సభ్యులు ఎం పూర్ణ, బి సురేష్ బాబు, అవధానుల సత్యదేవ్, కేంద్రీయ విద్యాలయం ఇంచార్జ ప్రిన్సిపల్ బి రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు బుద్ధారామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో దేశభక్తిని నింపిన వివేకానంద

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కేవలం పుస్తక పరిజ్ఞానం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, స్వతంత్ర ఆలోచనలే నిజమైన విద్య లక్ష్యమని బోధించి,యువతలో దేశభక్తి, ఆత్మగౌరవాన్ని పెంపొందింపజేసిన ప్రేరణశీలి స్వామి వివేకానందని వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఆయన జయంతిని పరిష్కరించుకొని స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సంస్థలు ఆయన జయంతి కార్యక్రమం నిర్వహించాయి.

### చైతన్య భారతి సంస్థ ఆధ్వర్యంలో...



ప్రపంచ శాంతి, సౌభాగ్యం కోసం స్వామి వివేకానంద అవతరించిన రోజని, స్వామీజీ సందేశం మానవజాతి ఉన్నంతవరకు నిలిచి ఉంటుందని స్వామి వివేకానంద చైతన్య భారతి ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు అన్నారు. సంజన హాస్పటల్ నందు జరిగిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు. జే. పి. ఎస్. శాస్త్రి, చలువాది సత్యనారాయణ, అబ్బూరి సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు స్వామి వివేకానంద చిత్ర పటానికి పుష్పమాల అలంకరించి, స్వామి సందేశాన్ని, ఆశయాలను వివరించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కొల్లిపర కాశీవిశ్వనాథం తదితరులు ప్రసంగించారు. అనంతరం తాలూకా ఆఫీస్ వద్ద ఉన్న స్వామి వివేకానంద భారీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సంస్థ కోశాధికారి తొమ్మండ్రు సత్యనారాయణ, సభ్యులు దేవరశెట్టి రవికుమార్, వేదాద్రి తదితరులు ఉన్నారు.

### టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ లో...

హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి వేడుకలు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెల్ప్ ఫౌండేషన్



వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు,టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్ బాబు లు మాట్లాడుతూ.. స్వామి వివేకానందా లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కొనియాడారు. కార్యక్రమానికి ముందుగా స్వామి వివేకానంద గారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటీ కాలేజీ సిబ్బంది శ్రావణి దయాసాగర్ . మరియదాసు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మొల్లమాంబ వృద్ధాశ్రమంలో...



భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటుతూ యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని నవ చైతన్య వివేకా సేవా సమితి అధ్యక్షులు నోముల వెంకట చలపతి, గిద్దలూరుకు చెందిన విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణ రెడ్డి పేర్కొన్నారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ వివేకానంద సేవలను, ఆయన ప్రసంగాలను గురించి వివరించారు .తొలుత 25 అడుగుల వివేకానంద విగ్రహం, చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించి లడ్డులు పంపిణి చేశారు. అనంతరం మొల్లమాంబ వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణ, రగ్గులు, లడ్డులు పంపిణి చేశారు. కార్యక్రమంలో విప్పర్ల పాండురంగరావు, నాసరయ్య, కొత్తా లక్ష్మయ్య, భాజపా పట్టణ అధ్యక్షులు కందకట్ల శంకరావు, కోటేశ్వరరావు, న్యాయవాది బూతుకూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేకమైన చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయాలి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ,ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలు రైతు సంఘం పిలుపు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** వి బిజీ రాంజీ ఉపాధి హామీ చట్టాన్ని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రజా వ్యతిరేకమైన చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ,సిఐటియు జిల్లా కమిటీలు విజ్ఞప్తి చేశాయి . కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గొంతు నులిమి చంపివేసిందని అలాగే మహాత్మా గాంధీ పేరును తీసివేసిందని, 2005 ఉపాధి హామీ చట్టంలో ఉన్న అనేక ప్రయోజనాలను రద్దుచేసి కొత్త చట్టం తీసుకొచ్చి గ్రామీణ పేదలను మోసం చేశారని తెలిపారు. 125 రోజులు పనులు పెంచామని చెబుతూ ఆచరణలో డిమాండ్ ను బట్టి పని కాకుండా డబ్బును బట్టి పనులు నిర్ణయించారని దీనివల్ల ఉపాధి హామీ పనులు తగ్గిపోయే ప్రమాదం ఉందని, ఇది పథకంగా మార్చేశారని తెలిపారు. అలాగే గతంలో ఉన్న కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం 10 శాతం నిధులను మార్చి కేంద్రం 60 శాతం నిధులు రాష్ట్రాలు 40 శాతం నిధులని నిర్ణయించారని దీనివల్ల రాష్ట్రాలు అసలే అప్పుల బాధతోటి ఇబ్బంది పడుతుంటే మరింత భారాన్ని పెంచే విధంగా ఈ నిర్ణయం ఉందని ఆచరణలో ఉపాధి పనులు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు .అలాగే లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని మోసం చేశారని అలాగే రైతులకు విత్తన చట్టం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చేదానికి సిద్ధం చేశారని దీనివల్ల వ్యవసాయం ప్రమాదంలో పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావ్యతిరేకమైన ఈ చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## దేశంలోనే మొట్టమొదటి ఉచిత ఓపి హెల్త్ కార్డు ప్రారంభం

### వైద్యశ్రీ కంపెనీ సీఈవో పరిమి గిరి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దేశంలోనే మొట్టమొదటి ఉచిత ఓపి హెల్త్ కార్డు గుంటూరులోని లక్ష్మీపురంలోని త్యాగరాయ కళావేదిక నందు ప్రారంభించడం జరిగింది. దీనిని ప్రారంభించిన వారిలో వైద్యశ్రీ కంపెనీ సీఈవో పరిమి గిరి, కంపెనీ ప్రతినిధులు గణేష్, చంద్ర, వంశీ, గుంటూరు డీలర్ రమణమూర్తి, అలాగే ఈ కార్డు నీ ప్రారంభించిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీధర్ బాబు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ బాబు అలాగే శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ రామారావు పాల్గొన్నారు ఈ సందర్భంగ వైద్యశ్రీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ వైద్యశ్రీ హెల్త్ కార్డును ఉపయోగించి ఏ రకమైన ఆరోగ్య సమస్యల పైన పూర్తి పరిష్కారం చూపిస్తుందని ఈ వైద్య శ్రీ హెల్త్ కార్డు ద్వారా 25 రకాల స్పెషాలిటీస్ లో 150 ప్రముఖ హాస్పిటల్స్ నందు 200 మందికి పైగా స్పెషలిస్ట్ డాక్టర్ నుంచే దాదాపుగా 700 పైచేత ఓపి కన్సల్టేషన్లు పొందవచ్చునని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ వైద్య శ్రీ హెల్త్ కార్డు సేవలను గుంటూరు జిల్లాలోని ప్రజలందరూ సోమవారం నుంచి ఉపయోగించుకోగలరని శ్రీ పరిమితి తెలియజేశారు. ఈ హెల్త్ కార్డును అందరికీ అందుబాటులో 699కే ఉంచుతున్నట్లు దానితోపాటు దీనికి గ్లూకోమీటర్లను ఫ్రీగా ప్రారంభ ఆఫర్ కింద కస్టమర్లకు అందజేస్తున్నట్టుగా తెలియజేశారు పరిమితంగా ఉండే ఈ ఆఫర్ ని కస్టమర్లు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

### ఎన్ ఇ సి కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకల

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట స్థానిక ఎం ఇ సి కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించామని కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేశ్ బాబు కళాశాల లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ యూత్ సర్వీస్ డిప్ట్ ఆఫీసర్ బి.రాధిక మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశం లో లేని విధంగా మన దేశంలో యువ జనాభా ఎక్కువ గా ఉందని, కాబట్టి యువకులు వారి నైపుణ్యాలను ఉపయోగించుకొని దేశ సౌభాగ్యానికి కృషి చేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివేకానంద జయంతి ఉత్సవా లకు కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరం థీమ్ గా యంగ్ లీడర్స్



అండ్ నేషనల్ స్టేజి అనే అంశాన్ని ప్రకటించిందని అన్నారు. కళాశాలలో ఎస్సయ్ రైటింగ్, ఎలాక్యూషన్, డిబేట్ కాంపి టీషన్స్ నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లను బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించిన ఈ సి ఈ వి.వెంకట్రావుని మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఐ.శ్రీధర్ ని కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అభినందించారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి ఎమ్మెల్యే డా॥ చదలవాడ

## రొంపిచర్ల లో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ కార్యక్రమం





**రొంపిచర్ల రూరల్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతిస్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలోని మండల కేంద్రమైన రొంపిచర్లలో ప్రత్యేక మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని సోమవారం నరసరావుపేట శాసనసభ్యులు డా॥ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. రొంపిచర్ల లోని జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నుండి గ్రామంలో ప్రధాన వీదుల గుండా మండల ప్రజా పరిషత్ కార్యా లయం వరకు సుమారుగా రెండు కిలోమీటర్లు ఛీపిరి చెతపట్టి ప్రతి ఇంటి ముందు రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రం గా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రొంపిచర్లలో డ్రైనేజీ శుభ్రత, చెత్త తొలగింపు, రహదారుల పక్కన పేరుకుపోయిన మురుగును తొలగించడం వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్య కరమైన సమాజానికి పునాదని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై బాధ్యత తీసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవర ణలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో శాసన సభ్యులు డా॥ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటలు, బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. అనతరం మినీ గోకులం షెడ్ ను ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, పులుకూరి జగ్గయ్య, మొండితోక రామారావు, శాఖమూరి రామ్మూర్తి, లింగా వెంకటేశ్వర్లు, గంగవరపు లింగారావు, అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ను రద్దుచేసి, విడుదల చేయాలి

## రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాలు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రైతు నాయకులు ఎం. అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని, తక్షణం జైలు నుండి విడుదల చేయాలని ఏఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరులోని గ్రీవెన్స్ వద్ద అన్ని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కార్మిక సంఘాలు,




ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎం. అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ను రద్దు చేయాలని ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం నిర్బంధం ఆపేయాలని కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో రైతు నాయకుడు ఎం. అప్పలరాజు పై అక్రమంగా పిడి చట్టం పెట్టి 2025 డిసెంబర్ 24న విశాఖ జైల్లో నిర్బంధించటం దుర్మార్గమైన చర్యని తీవ్రంగా విమర్శించారు. గంజాయి వ్యాపారులు మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులు, భూకబ్జాదారులపై, గుండాలపై, రౌడీలపై పెట్టాల్సిన పిడి చట్టాన్ని ప్రజా ఉద్యమ కారుల పైన రైతు నాయకుల పైన ప్రయోగించి నిర్బంధించడం నియంతృత చర్య అని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం లో రాజీవ్ పేట ప్రాంతంలో కార్పొరేట్ సంస్థలకు వందల ఎకరాలు కేటాయించి బల్క్ డ్రగ్ పెట్టడానికి అనుమతించిందని దీనివల్ల సముద్ర తీర ప్రాంతం కాలుష్యకారకంగా మారుతుందని మత్స్య సంపద దెబ్బతిని, మత్స్య కారులకు ఉపాధి లేకుండా పోతుందని అందువల్ల దానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తున్న అప్పలరాజు పై అక్రమంగా పీడీ యాక్ట్ పెట్టి జైల్లో నిర్బంధించడం సరైనది కాదని ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించటమని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. ప్రజలు రైతుల ఆమోదం లేకుండా వ్యవసాయ భూములను పరిశ్రమల నిర్మాణానికి తీసుకోకూడదని 2013 భూ సేకరణ చట్టం చెబుతుందని దానికి విరుద్ధంగా ప్రజలను రైతులను సంప్రదించకుండా మిట్టల్ స్టీల్ పరిశ్రమ కొరకు నిస్సాన్ స్టీల్ కు వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం ఏమిటని ప్రశ్నించి, రైతులకు, కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా ఉన్నాడని కక్ష తోటి రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం పిడి యాక్ట్ ప్రయోగించిందని తీవ్రంగా విమర్శించారు. అప్పలరాజు విషయంలో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును, చట్ట పరిధిలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కును కాలరాశి రాష్ట్ర ప్రభుత్వం పిడి యాక్ట్ ప్రయోగిస్తుంద న్నారు. ఏఐ కెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నటువంటి విద్యార్థులు, రైతులు, వ్యవసాయ కూలీలపై పిడి యాక్ట్ లాంటి దుర్మార్గమైన చట్టాలను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు వి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిష్టి, సిఐటియు జిల్లా నాయకులు కె. నళినీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై. కృష్ణకాంత్ సిఐటియు నాయకులు బి. ముత్యాలరావు, కె. శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు, బైర గాని శ్రీనివాసరావు, చింతల శ్రీనివాసరావు, భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కలెక్టరేట్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలా ల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదా రుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికా రులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 142అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించా లని, ఆయా శాఖల పరిధి లో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీ దారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రతి కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా పని చేయాలి

### – జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జాన్ సైదా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహిం చటం జరిగింది. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యు లందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేసి, పార్టీని ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకుపోవాలని జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జానీ సైదా సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యుల తో ముఖాముఖి నిర్వహించి, పరిచయం చేసుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీలో పదవీ బాధ్యతలు తీసుకున్న 40 మంది సభ్యులు జిల్లా నలుదిశల పార్టీ కార్యక్రమాలను ఉన్నతంగా తీసుకుపోవాలి అని కోరారు. 14 లక్షల మంది ఓటర్లు ఉన్న పల్నాడు జిల్లాలో పార్టీ మనకు అవకాశం ఇచ్చిందని, దీన్ని అదృష్టంగా భావించాలన్నారు. పదవులు భారంగా కాకుండా బాధ్యతగా తీసుకోని, పార్టీలో సూక్ష్మస్థా యిలో ఉన్న లోపాల ను, సమస్యలను, సమర్థవంతం గా పరిష్కరించి పార్టీకి మరింత సేవలు అందించలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన రావు, జిల్లా కమిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుంటూరు అంజుమనే ఇస్లామియా ఆస్తులను పరిరక్షించండి

## వక్ఫ్ సవరణ చట్టం 2025 ని రద్దు చేయండి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి అంజుమనే ఇస్లామియా ఆస్తులను పరిరక్షించాలంటూ కోరుతూ సోమవారం మెమరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ చిస్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలను ఆర్థికంగా అణగదొక్కే కార్యక్రమంలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 (ఉమీద్) పేరుతో తీసుకురావడం జరిగిందని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మైనారిటీల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే కార్యక్రమాలు చేస్తుందని దీన్ని ఆవాజ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. చిన్న కాకానిలోని అంజుమనే ఇస్లామీయ సంస్థకు సంబంధించిన సుమారు 70 ఒక ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూమిని ప్రభుత్వం తీసుకోవడానికి నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ పేద ముస్లిం ప్రజానీకం సంక్షేమం కోసం ఉపయోగించాలని ఎట్టి పరిస్థితుల్లో ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదని ఆవాజ్ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం ఆ విధంగా స్పందించని పక్షంలో అన్ని ప్రజా సంఘాలు తో కలిసి ఉద్యమిస్తామని ఆవాజ్ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే భాష ఆవాజ్ నాయకులు ఎస్ కే సలీం, సాదిక్, సలీం భాష తదితరులు పాల్గొన్నారు.


# రావెళ్ళ అంకయ్య భౌతిక కాయానికి నివాళు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ని 24 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ళ పెద్ద నాగేశ్వరావు తండ్రి రావెళ్ళ అంకయ్య అకాల మరణం చెందారు. నరసరావుపేట శాసన సభ్యులు డా॥ చదలవాడ అరవింద బాబు సోమవారం ఉదయం రావెళ్ళ అంకయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గురుకులాల అభివృద్ధి నిధులు కేటాయించడం అభినందనీయం

### దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు అమర్నాథ్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులాల అభివృద్ధికి రూ.400 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం అభినందనీయమని దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. నిధుల లేమితో గురుకులాలు ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి, అదనపు గదుల నిర్మాణానికి, మంచినీటి, ఇతర వనరుల, వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయులు గురుకులాల పై ప్రత్యేక శ్రద్ధతో ఆయన పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

## సత్రశాల దేవస్థానం అభివృద్ధికి నిధుల మంజూరుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**రెంటచింతల మేజర్ న్యూస్ :** పవిత్రమైన పుణ్యక్షేత్రమైన సత్రశాల మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి జట్టిపాలెం టిడిపి నాయకుడు మున్నా ప్రభు రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్నా ప్రభు రాజ్ మాట్లాడుతూ, సత్రశాల దేవస్థానం అభివృద్ధి చెందితే భక్తులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని, ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా మారుతుందని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందాలని ఆయన ఆకాంక్షించారు.

## దోమల నివారణకై మలాథియాన్ స్ప్రే



**దుగ్గిరాల మేజిన్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామం లో గల ప్రభుత్వ వసతి గృహాల లో మలేరియా శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహాయ సహకారంతో దోమల నివారణకై మలాథియాన్ ముందును పిచికారి చేశారు. పండుగ సెలవులు కావడంతో వసతి గృహాలలో పిచికారి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్ప్రే చేయడం జరిగిందన్నారు. తెనాలి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, పిహెచ్ సి, వైద్యాధికారి అబ్దుల్ రహమాన్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, ఆరోగ్య కార్యకర్త శ్రీనివాసరావు ఎక్స్ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్ లో వైయస్సార్సీపీ డైరీ ఆవిష్కరించిన : పండ్ల మనోజ్



**మాచర్ల మేజర్ న్యూస్ :** విజయపురిసౌత్ లో వైయస్సార్సీపి నూతన సంవత్సర డైరీని రాష్ట్ర వాలంటీర్ వింగ్ జాయింట్ సెక్రటరీ, పశువేముల గ్రామం వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు పండ్ల మనోజ్ (మంగయ్య) ఆవిష్కరణ చేశారు. స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో పలువురు వైసీపీ నాయకులతో కలిసి డైరీని ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. తమ అధి నాయకుడు మాజీ సీఎం జగన్ ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సూచనలతో వైయస్సార్సీపీ నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. స్థానిక నాయకులంతా వైయస్సార్సీపి బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, కృష్ణారెడ్డి, పూరి జగన్నాథ్, మహిళా నాయకురాలు లాక వెంకటరమణ, సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్, మట్టపల్లి బ్రహ్మం, మట్టపల్లి నాసరయ్య, పుల్లయ్య, నారాయణ, నరసింహారావు, షేక్.రషీద్ పలువురు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి హైవే మాచవరం రహదారి సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన మహిళ వివరాలు ఇలా పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం గ్రామానికి చెందిన పందిటి హైమావతి (47) గత కొన్నేళ్లుగా పందిటివారిపాలెం నుంచి వచ్చి కరాలపాడు గ్రామంలో, బ్రాహ్మణపల్లి గ్రామంలోని బంధువుల ఇంట్లో హైమావతి ఉంటూ ఉండేది. హైమావతికి మతి స్థిమితం సరిగా లేదని బంధువులు తెలిపినట్లు, ఏమి కి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలిస్తూ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతు అభివృద్ధి దిశగా అడుగులు, పెరుగుతున్న పసుపు ధరలు, పసుపు సీజన్ నుండే రైతుల వద్దకే నేరుగా అడుగులు

### - యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు





**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో పసుపు ధరల లో మార్పు వచ్చింది. నిన్న మొన్నటి వరకు పది వేలు, 12,000వేల రూపాయల మధ్యనే, ఊగిసలాడు. తుండగా నేడు 14,000వేల రూపాయలకు చేరుకోవడంతో రైతుల్లో కాస్త కదలిక. వచ్చింది. పెరిగే ధరల కోసం వేసి చూస్తున్న నిలవదారులు, రైతులకు పెరిగిన ధర లు కలిసి వచ్చాయి. గుంటూరు జిల్లా లో ని దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో.పసుపు ధరల్లో మార్పు రావడంతో యార్డ్ ఆవరణలో కార్మికులు, కర్షకులు, రైతులు హమాలీలతో కాస్తంత హడావుడి. మొదలైంది. రైతులు, నిలవదారు లు, సెంట్రల్ వేర్హౌస్ లో సుమారుగా లక్ష బస్తాలు ఉన్న నేపథ్యంలో ధరలు పెరగడం తో రైతాంగముల్లో నూతన ఉత్సాహం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ధరల పెరగడం, ధరలలో మార్పు వచ్చి 14,000. రూపాయలకు కు చేరుకోవడంతో, అమ్మి సొమ్ము చేసుకునే దిశగా రైతుల్లో కదలికలు మొదలైనాయి. మరో రెండు, మూడు నెలల్లో నూతన పంట రానుండడంతో యార్డుల్లో రైతులు, గిడ్డంగుల్లో నిల్వచేసిన సరుకును కొనుగోలు జరిపి. తేనే నూతన పంటకు ధర రానున్న తరుణంలో, నిల్వ ఉన్న పసుపును అమ్మేందుకే మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది ఆరంభంలోనే పసుపు ధరలు స్వల్పంగా పెరగడంతో రైతుల్లో నూతన సంవత్సరంలో ఆశలు పైపైకి ఎగిసిపడుతున్నాయి. షెడ్లలో నిల్వచేసిన బస్తాలను క్రయవిక్రాలు జరిపితేనే ధర లు మరింతగా పెరగనున్న.వ నే ఆశాభావంతో ఉన్న సరుకును పెరిగిన ధర కే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొత్త పంట రావడంతో పెరిగే ధరలు స్వల్పంగా తగ్గనున్నాయా ? లేదా పెరగనున్నాయా ! అన్న డైలమాలో ఊగిసలాడు తుండగా, అమ్మి సొమ్ము చేసుకుందామ నే రీతిలో క్రయ విక్రయాలు. జరుగుతున్నాయి. పసుపు ధర 14,000వేలు పెరగడంతో యార్డు లో 1300 బస్తాల క్రయవిక్రాలు జరిగినట్లు గా యార్డు అధికారుల ద్వారా తెలుస్తోంది. నూతన పసుపు పంట రానున్న నేపథ్యంలో రైతును అభివృద్ధి చేసే దిశగా, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి జేవి సుబ్బారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా తెలుస్తుంది. యార్డు పరిధిలో లింకు రోడ్లను అభివృద్ధి చేస్తూ, వంతెన వద్ద నుండి నేరుగా యార్డు ఆవరణలోకి రోడ్డును వేసేందుకు అధికారులతో. సంప్రదించడంతో గ్రీన్ సిగ్నల్ వచ్చి నట్లుతెలుస్తుంది.



మరోవైపు నూతన పంట రానున్న తరుణంలో యార్డు కార్యదర్శి జె బి సుబ్బారావు రైతులకు లాభసాటిగా చేసే శీ దుకు నేరుగా రైతుల వద్దకు వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. రైతుల వద్దకే వెళ్లడం వలన రైతాంగం పండించిన పసుపు నేరుగా యార్డు కు చేరుకోవడంతో విక్రయాలు పెరగడం తద్వారా ఆదాయం కూడా పెంపొందడంతో పాటు రైతులకు కూడా అదనపు ఆదాయం సమకూరనున్న ద నే భావనతో కార్యదర్శి ముందుచూపుతో నూతన పంట వచ్చే లోపే గ్రామాల చెంతకు చేరనున్నారు. ఇటు రైతాంగాన్ని అభివృద్ధి చేయడం అటు యార్డ్ అభివృద్ధి జరిగి ఆదాయ మార్గాలు పెరిగేందుకు కృషి చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. యార్డ్ ఉన్నతశ్రేణి అధికారి జేవి సుబ్బారావు, నూతన పాలకవర్గం తీసుకునే నిర్ణయం తో నూతన సంవత్సరంలో పసుపు ధరలు ఘన నీయంగా పెరగగలవ నే ఆశాభావం వ్యక్తం అవుతుంది.

## ప్రజాసేవకు పట్టాభిషేకం అమ్మ మదర్ తెరిసా ఫౌండర్ పోలరాజుకు డాక్టరేట్




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** తాడికొండ పోలీస్ స్టేషన్లో ఏ.ఎస్.ఐ.గా పనిచేసి విశ్రాంత అధికారి అడ్డరోడ్డు సెంటర్లో అమ్మ మదర్ తెరిస్సా స్వచ్ఛంద సేవా సంస్థను నడుపుతున్న తోడేటి పోలరాజు కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇటీవల బిషప్ కాటూరి ప్రభుదాస్,హోరీమేరీ చారిటబుల్ ట్రస్ట్, ప్రభు ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రిపబ్లిక్ అండ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలపాటి దేవి ప్రసాద్( విశ్రాంత ఐ. ఆర్. ఎస్) అధికారి సమక్షంలో బిషప్ కాటూరి ప్రభుదాస్, పోలరాజు కు గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. 2016 లో పదవీ విరమణ చేసిన నాటి నుంచి ప్రజాసేవకే అంకితం అయ్యారు. నీతి న్యాయం కోసం పోరాడిన ఐ.పీ.ఎస్ అధికారి ఉమేష్ చంద్రను నక్సలైట్లు హతమార్చారు. తిరుపతి సి. ఐ.ను అధికారులు ఆక్రమణదారులకు తొత్తులై అన్యాయం చేశారు. అలాంటి అధికారుల కోవకు చెందిన తోడేటి పోలరాజు ను అన్యాయం చేయాలని రాజకీయ నాయకులు అధికారులు ప్రయత్నించిన దేవుని దయతో నిలబడ్డారని తెలిపారు. ఒంటరి పోరాటంలో తనకు అండగా నిలిచిన ప్రజలు, నాయకులు, మహిళా సంఘాలు సంయుక్తంగా తాడికొండ సాయిబాబా దేవాలయ కళ్యాణ మండపంలో సన్మానం చేయటానికి సిద్ధంగా ఉన్నారు.

## రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

### వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలనూ నిర్వహిస్తున్నాం



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** జనవరి 29,30,31, ఫిబ్రవరి 1న గుంటూరులోని టి.టి.డి కళ్యాణ మండపంలో జరిగే ఎ.ఐ.కె. యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా జనవరి 29 నుండి జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్ లక్ష్మణరావు కోరారు.సోమవారం అరండల్ పేటలోని గీతా రీజెన్సీ హోటల్ లో జరిగిన పత్రికా సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులుఎ ఐ కె.యస్. లక్ష్మణరావు,ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్ రెడ్డి, సుందరయ్య కళా నిలయం అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1 వరకు గుంటూరులో నగరంలోని టి.టి.డి కళ్యాణ మండపంలో ఎ.ఐ.కె.యస్. జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. వీటిలో వివిధ రాష్ట్రాల నుండి ఢిల్లీ రైతు ఉద్యమంతో సహా వివిధ రైతాంగ ఉద్యమాలలో పాల్గొన్న 300 మంది రైతునాయకులు వస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు కె. యస్ అధ్యక్షులు అశోక్ ధావలే, కార్యదర్శి విజు కృష్ణన్, మాజీ కార్యదర్శి హానన్మొల్లా, కోశాధికారి కృష్ణ ప్రసాద్ లాంటి వారందరితో పాటు ఎస్.కె. ఎమ్ ఎ.పి కన్వీనర్ వడ్డే శోభనాద్రి లాంటి వారు హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా జనవరి 29 నుండి ఫిబ్రవరి 1 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్లో వ్యవసాయ రంగానిక సంబంధించి సుమారు 100 వరకు స్టాల్స్ వుంటాయన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన పరిశోధనలు, నూతన వ్యవసాయ పరికరాలు, విధానాలు, వ్యవసాయ సమస్యల పరిష్కారాలు, పత్యామ్నాయలతో కూడినవి స్టాల్స్ వుంటాయన్నారు. వీటితో పాటు ప్రజాశక్తి వారు 50వేల రకాల పుస్తకాలు ప్రదర్శించబడతాయన్నారు. అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక వారిచే సైన్స్ పరిశోధన పరికాల ప్రదర్శన, మ్యాజిక్ ప్రదర్శనలు, వ్యవసాయంపై సెమినార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్తో పాటు ప్రతిరోజు సాయంత్రం 5గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధానంగా అంబేత్కర్, వేమన, రైతేరాజు వంటి నాటికలు, వివిధ కళారూపాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షార్ట్ ఫిల్మ్స్, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించాలని ఆహ్వాన సంఘం భావించిందన్నారు. గుంటూరులో పెద్దఎత్తున జరిగే ఈ కార్యక్రమాలలో జిల్లాలోని ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాత్రికేయుల సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ టి.రత్నారావు, ప్రొఫెసర్ యస్. వేణుగోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



నరసరావుపేట మేజర్ న్యూస్ :నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగువారి సంస్కృతి, సంప్రదా యాలు ఉట్టి పడేలా ఈ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఈ వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు తరతరాలకు అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. పల్లె సంస్కృతి, గ్రామీణ కళలు, ప్రజల ఐక్యతను చాటే పండుగ సంక్రాంతి అని ఆయన అన్నారు. ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా యువ తకు మన సంప్రదాయాలపై అవగాహన పెరుగు తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోలా టం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేయడం ద్వారా పాతదాన్ని విడిచి కొత్తదనానికి స్వాగతం పలికారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేసి తెలుగింటి సంస్కృతి ప్రతిరూపాన్ని చూపించారు. అలాగే స్వామివారి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ టీవి.కృష్ణ కుమారి, పంచాయతీ రాజ్ డి ఈ హరనాథ్, ఈ డిప్యూటీ ఎం పి డి ఓ నాగనంత్, ఏపీవో కోటేశ్వరరావు, ఏపీఎం భరత్, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశు భ్రత పాటించాలని, ఆహారం సరఫరా అనంతరం శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం నల్లచెరువు లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందని, కొందరు క్యాంటీన్ లోపల స్థలం సరిపోక కాంపౌండ్ లోపల కూర్చొని భోజనం చేస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ,సి పి ఐ ఎం ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ

దుగ్గిరాల, మేజర్ న్యూస్: మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకతను సంతరించుకుంటున్న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సిపిఐఎం మండల శాఖ ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు. దుగ్గిరాల గ్రామంలోని పలుచోట్ల మహిళలకు రంగవల్లులపోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ ,ద్వితీయ ,తృతీయ, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్, సిపిఐ ఎం. మండల అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ పరిశుభ్రత ,ఆరోగ్యం, అలంకరణ మేళవింపే ముగ్గులు అని అన్నారు .పోటీల వలన మహిళల లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి పెరుగుతుందని అన్నారు .సంస్కృతి సాంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్న తరుణంలో నేటి యువతరం ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలపై మొగ్గు చూపాలని అన్నారు. పోటీలలో 40 మంది మహిళలు పాల్గొనగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి గణేష్, కే శంకర్ ,ఎస్ చిన్న ఆంజనేయులు, ఎల్ తిరుపతమ్మ , మల్లేశ్వరి ,మాలతి తదితరులు పాల్గొన్నారు.



# దుగ్గిరాలలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : జాతీయ యువజన దినోత్సవం ను పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి ,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ,స్వామి ఆశయాలు స్ఫూర్తిదాయకమైన మాటలు పై దృష్టి సారించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు .నేటి యువత దేశ భవిష్యత్తుకు పునాది వంటి వారని అన్నారు. వివేకానంద స్వామి ఆశయాలను ముందుకు తీసుకుని వెళుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి ప్రపంచ స్థాయిలో ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు ,షేక్ సుభాని , టి శ్రీధర్ బాబు ,కరీముల్లా, వై బ్రహ్మేశ్వర రావు ,ఏ వెంకటరావు ,సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయ్ అంటే ఒక సుమతి శతకం - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



రెంటచింతల మేజర్ న్యూస్: సంస్కరణల కర్త, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారీ వాజ్ పేయ్ అంటే ఒక సుమతి శతకం లాంటి వారు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని రెంటాల గ్రామంలో వాజ్ పేయ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశ రక్షణ, వాణిజ్య, సాంకేతిక, విదేశ దౌత్యపరమైన అంశాల్లో వాజ్ పేయ్ అందించిన సేవలు శ్లాఘనీయన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన్ కింద దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నూతన రహదారులు, మౌలిక వసతుల కల్పన నేటికీ వాజ్ పేయ్ పేరుతో జరగడం అభినందనీయమన్నారు. మిత్ర దేశాలతో మైత్రి.., శత్రు దేశాలతో శాంతిని కొరుకున్న గొప్ప కర్మయోగి అని ప్రశంసించారు. అనంతరం స్థానికంగా ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ ద్వారా మంజూరైన రూ.2.20 కోట్ల నిధుల వినియోగంపై స్థానిక నాయకులతో చర్చించారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన కర్మయోగి స్వామి వివేకానంద పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



పొన్నూరు, మేజర్ న్యూస్: పెదకాకాని మండలం పెదకాకాని లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిద్రాణమై ఉన్న భారత జాతిని మేలుకొలిపిన వైతాళికుడు, అంధ విశ్వాసాలను ఖండించి కర్తవ్య బోధ చేసిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని కొనియాడారు.వివేకానందుడు గొప్ప ఆలోచనపరుడని, దార్శనికుడని ఆయన యువతకు స్ఫూర్తి అని,ఆదర్శ వ్యక్తిత్వం కలవాడని ఆయన బోధనలు,ఆలోచనల నుండి కోట్లాదిమంది యువత ప్రేరణ పొందారని. "యువత మేల్కొనండి మీ లక్ష్యాలను సాధించే వరకు ఆగకండి" అని ఆయన చేసిన బోధనలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువకుడు ,పౌరుడు మీద ఉందని ఈ సందర్భంగా అన్నారు . పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల,జిల్లా అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అధ్వానం



తాడికొండ మేజర్ న్యూస్. గత ప్రభుత్వం వైసీపీ హయంలో గ్రామాల్లో సైడ్ కాలువలు, సిమెంటు రోడ్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకంజలో ఉండి అధ్వాన స్థితిలో గ్రామాలు ఉన్నవని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ విమర్శించారు. సోమవారం నాడు మేడికొండూరు మండలంలోని వరగాని, ఎలవర్తిపాడు, మేడికొండూరు, గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు, ఇంటింటికి మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు వందల కోట్లు ఖర్చు చేస్తుందని, నేడు ఏ గ్రామం వెళ్ళిన అందమైన సిమెంట్ రోడ్లు సైడ్ కాలువలతో ముస్తాబయి గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని,గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కొరకు వైసిపి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు మండల ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, ఆయా గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుక

గుంటూరు, మేజర్ న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథలయం గుంటూరు మీటింగ్ హాల్ నందు స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమును ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనా దేవి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ గుంటూరు కార్యదర్శి వంకదారి సుబ్బ రత్నమ్మ, ఉమ్మడి జిల్లా గ్రంథలయ సంస్థ గుంటూరు ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కంపా శ్రీనివాసరావు,



గౌరవ అధ్యక్షులు తిరుమల శెట్టి నరసింహారావు, డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి, అసిస్టెంట్ లైబ్రేరియన్ గింజుపల్లి శ్రీనివాసరావు, లైబ్రేరియన్ జమ్ముల వెంకటేశ్వరరావు, వేముల విజయకుమార్, టైపిస్ట్ జి. రాజేష్, జూనియర్ అసిస్టెంట్ గుడాల శ్రీనివాసులు, ఆఫీస్ సబార్డినేట్ వి. రాజేశ్వరి, కళ్యాణి గ్రంథపాఠకులు పాల్గొన్నారు.

## పూరి ఇల్లు దగ్ధం, తక్షణ సాయం అందించిన "దరువూరి"

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని 22వ వార్డు నాగన్నకుంటలో దాసరి సంధ్య కు చెందిన తాటి ఆకుల గుడిసె ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోగా తీవ్ర నష్టం వాటిల్లింది. స్థానిక నేతల సమాచారం మేరకు, శాసనసభ్యులు కన్నా ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరావు సోమవారం కాలిపోయిన గృహాన్ని పరిశీలించారు. ఆ కుటుంబానికి తక్షణసాయంగా నిత్యవసరాలు,బియ్యం అందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ, వార్డు నాయకులు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.



ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# మహిళా సాధికారికత కు ప్రభుత్వం కృషి

- మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేదుకు కూటమి ప్రభుత్వం లక్ష్యం
- సరస్ తో బహుళ ప్రయోజనాలు
- బొబ్బిలి వీణలతో స్వయం ఉపాధి
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై శిక్షణ
- మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : మహిళా సాధికారికత, ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం నల్లపాడు రోడ్డులోని రెడ్డి కళాశాల సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ ను సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గంలోని దాదాపు 1000 మంది మహిళలతో కలిసి సందర్శించారు, ఎగ్జిబిషన్ లోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సరస్ ప్రాంగణంలో స్వయం సహాయక సంఘ సభ్యుల వ్యాపార అభివృద్ధికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం జాతీయస్థాయిలో నిర్వహించే ఎగ్జిబిషన్ ను గుంటూరులో ఏర్పాటు చేయటానికి సహకారం అందించిన కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కు, పటిష్టమైన ఏర్పాటుచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నా మన్నారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని వారు అభివృద్ధి చెందడంతో పాటు పరిసర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త కార్యక్రమంతో ముందుకు వెళుతున్నారు అన్నారు. మహిళలందరూ అఖిలభారత డ్వాక్రా బజార్ ను సందర్శించి మహిళ వ్యాపారవేత్తల నుంచి స్ఫూర్తిని పొందాలని, ఉత్పత్తులను కొనుగోలు చేసి డ్వాక్రా మహిళలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ భీముని వందనాదేవి, డి ఆర్ డి ఏ పీడి విజయలక్ష్మి, ఏపీడి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై శిక్షణ

సరస్ మేళా ప్రాంగణంలో సోమవారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాల ఏర్పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా వ్యాపారాల ఏర్పాటుకు రాయితీతో అందించే రుణాలు గురించి వివరించారు. సర్ప్ షర్పునుంచి వచ్చిన రాష్ట్ర రిసోర్స్ పర్సన్ తేనెటీగల పెంపకం, ఎగ్ మార్ట్ నిర్వహణపైన, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పిఎం ఎఫ్ఎంఈ, పిఎంఈజీపి తదితర రాయితీ రుణాలపై అవగాహన కల్పించారు.

## మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేదుకు కూటమి ప్రభుత్వం లక్ష్యం : మంత్రి నాదెండ్ల మనోహర్

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేదుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం నల్లపాడు రోడ్డులో రెడ్డి కాలేజీ సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ ను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సందర్శించారు. మేళా లో హ్యాండ్లూమ్ వస్త్రాలు, క్యాండీ క్రాఫ్ట్ ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మాడుగుల హల్వాను రుచి చూశారు. మహారాష్ట్ర కోల్హాపూర్ హ్యాండ్ మేడ్ చెప్పులను, త్రిపుర బ్యాంబోతో తయారుచేసిన ఫ్లవర్ బొకేలు, జ్యువెలరీ బాక్సులు, ఒడిస్సా అల్లికలతో తయారు చేసిన వెదురు ఉత్పత్తులు, టెర్రకోట మట్టితో తయారుచేసిన వంట పాత్రలు, వాటర్ బాటిల్స్ ఇతర వస్తువులను పరిశీలించి నాణ్యత బాగుందని ప్రశంసించారు. పలు వస్తువులు కొనుగోలు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు ఇటువంటి డ్వాక్రా బజార్ ద్వారా ప్రభుత్వం మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. మినీ భారత్ గా దేశంలోని అన్ని రకాల సప్రదాయ సాంస్కృతిక వస్తువులు అందుబాటులో ఉన్న సరస్ మేళా ను ప్రతి ఒక్కరూ సందర్శించి, మహిళలు స్వయంగా తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేసి ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సరఫరాల అధికారి కోమలి పద్మ, డీఆర్డిఏ పిడి విజయలక్ష్మి, డి.ఎస్.పి భానోదయ తదితరులు పాల్గొన్నారు.

## సరస్ మేళా కు కొనసాగుతున్న ప్రజల రద్దీ

దేశంలోని విభిన్న ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపమైన హ్యాండీక్రాఫ్ట్, ఇతర వస్తువులు నల్లపాడు రోడ్డులోని రెడ్డి కాల నమయంలో రెడ్డి కళాశాల సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్లో సరసమైన ధరలలో లభించడంతో ప్రజలు అధిక సంఖ్యలో మేళాను సందర్శిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచే ప్రజలు ఎగ్జిబిషన్ ను సందర్శించి వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. మేళాలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను చూసి మహిళలు స్ఫూర్తి పొందుతున్నారు. సాయంత్రం వేళల్లో ప్రజల రద్దీ మరింతగా పెరిగింది. ఫుడ్ కోర్ట్ లోను వివిధ రాష్ట్రాల ఆహార పదార్థాలను రుచి చూస్తున్నారు. ఎమ్యూజ్మెంట్ పార్కులు పిల్లలు సరదాగా గడుపుతున్నారు. ఎగ్జిబిషన్ లో జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## బొబ్బిలి వీణలతో స్వయం ఉపాధి

మేళాలో 252 స్టాల్ లో విజయనగరం జి సరస్వతి పనస చెక్కతో తయారుచేసిన బొబ్బిలి వీణలను తయారుచేయుంచి , స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్లో అమ్మకాలు చేస్తూ నెలకు రూ. 40 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో అందించిన రుణ సహాయంతో వ్యాపారాన్ని మరింతగా విస్తరించడంతోపాటు పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

## విస్తృత స్థాయిలో మార్కెటింగ్ అవకాశం

మేళా స్టాల్ నెం 221 లో అస్సాం రాష్ట్రం గుల్కాట్ ప్రాంతానికి కు చెందిన చిత్ర బాసుమత్రి న్యాచురల్ డ్రై ఫ్లవర్ వ్యాపారం కు కేంద్ర గ్రామీణ జీవనోపాదుల మిషన్ సహకారంతో దేశవ్యాప్తంగా సరస్ మేళాలో పాల్గొని ఉత్పత్తులు విక్రయించుకోవటానికి విస్తృతస్థాయిలో మార్కెటింగ్ కు అవకాశం కలిగిందని తెలిపారు. డ్వాక్రా సంఘంలో రూ. 2 లక్షలు రుణం తీసుకొని వ్యాపారాన్ని మరింతగా విస్తరించామని ప్రతి నెల రూ. 1.50 లక్షల వరకు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నామన్నారు. సరస్ మేళా లో అమ్మకాలు మెరుగ్గా ఉన్నాయని, జిల్లా యంత్రాంగం సరస్ మేళా వద్ద ఏర్పాట్లు, వసతి, భోజనం సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన : సీఐ వెంకటరమణ



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణం నుండి నాగార్జునసాగర్ వెళ్లే రోడ్డులో ప్రమాదాల నివారణకు పట్టణ సీఐ తురక వెంకటరమణ (గబ్బర్ సింగ్) ప్రత్యేక చర్యలను చేపట్టారు. శివారు ప్రాంతాలైన ఆర్టీసీ గ్యారేజ్, గుంటూరు రోడ్డు దగ్గర తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీఐ వెంకటరమణ సోమవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ దగ్గర ప్రమాద నివారణకు, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రోడ్డు మార్గంలో రేడియం స్టిక్కరింగ్ ఉండే డ్రమ్ములను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ వద్ద గుంటూరు రోడ్డు సందు శివారు ప్రాంతాలలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రమాద నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రేడియం స్టిక్కరింగ్ వేసిన డ్రమ్ములను ఏర్పాటు చేశామన్నారు. అలానే సంక్రాంతి సందర్భంగా ఊర్లకు వెళ్లేవారు తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమవెట తీసుకెళ్లడం కానీ, బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవటం కానీ చేయాలని సూచించారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే మీ ఇంటి పరిసరాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి పరిసరాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా వ్యవహరిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రమాద నివారణకు చర్యలు చేపట్టిన సీఐ వెంకటరమణను వాహనదారులు ప్రజలు అభినందిస్తున్నారు.

# జనతా వారధితో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జనతా వారధి కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో, సామాన్య ప్రజల నుండి అర్జీలను సోమవారం స్వీకరించి డిప్యూటీ కలెక్టర్ కి ఇచ్చి, సమస్యలు కొన్నింటిని సత్వర పరిష్కారం చేశారు. అలాగే మరికొన్నింటికీ, ఆయా శాఖల అధికారులకు పరిష్కరించ చమని, డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజలకు, భారతీయ జనతా పార్టీ, ప్రజల సమస్యల పరిష్కారానికి తోడ్పడుతూ, అండగా ఉండటం, సామాన్య ప్రజలకు, ఎంతో భరోసాని ఇచ్చింది. సమస్యల పరిష్కారం తర్వాత, వారి అవధులు లేని ఆనందం, మన పార్టీకి వారిని దగ్గర చేసింది. ఇలాగే నిరంతరం ఈ జనతా వారధి కార్యక్రమం ద్వారా, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, భారతీయ జనతా పార్టీని, ప్రజలకు మరింత చేరువగా తీసుకు వెళ్ళటానికి, భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా సంసిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, జనతా వారధి కన్వీనర్ తోట శ్రీనివాస్, కో కన్వీనర్ లు, కత్తి మేరీ సరోజినీ, మార్తా నరేంద్ర, షేక్ సాంబశివరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్, కుమార్ గౌడ్, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, జిల్లా సెక్రటరీ దానబోయిన శివయ్య, మండల అధ్యక్షుడు మల్లాల లక్ష్మణ్, అబ్రహం, శశాంక్ శర్మ, యువమోర్చా అధ్యక్షుడు తుంగా యశ్వంత్, బోలగాని సాంబయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భారతదేశ గర్వకారణమైన మహానుభావుడు స్వామి వివేకానందుడు

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తుంగ యస్వంత్



గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : పట్టాభిపురంలోని స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తుంగ యస్వంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనమైన నివాళులర్పించిన అనంతరం పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేయటం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు మాట్లాడుతూ భారతదేశ గర్వకారణమైన మహానుభావుడు, యుగపురుషుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్ర శేఖర్ మాట్లాడుతూ భారత సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముడు స్వామి వివేకానంద అని వారు అన్నారు. 1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతసమ్మేళనంలో "సోదరులారా, సోదరీమణులారా" అంటూ చేసిన ప్రసంగం ద్వారా భారతదేశ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు స్వామి వివేకానంద అని యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని నింపిన ఆయన సందేశాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా వారు పిలుపు నిచ్చిన సూక్తి "లేవండి మేల్కొండి గమ్యాన్ని చేరేవరకు విశ్రమించకండి " అనే సూక్తి యువతకు శక్తినిస్తుంది అని అన్నారు.దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, మానవసేవే మాధవసేవ అనే భావనతో ముందుకు సాగాలని స్వామి వివేకానంద తన జీవితమంతా బోధించారు అని యువత ఆయన ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ రాష్ట్ర నాయకులు కాయితి ప్రదీప్,చల్లా కౌశిక్, జిల్లా నాయకులు ఎక్కల సాయి, రావులపల్లి గోపి, భయ్యపు రాజా, పాలెం రాజశేఖర్ పార్టీ నాయకులు ఈదర శ్రీనివాస్ రెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్ గౌడ్, భజరంగ్ రామకృష్ణ, దేసు సత్యన్నారాయణ, నారాయణ రెడ్డి, మార్తా నరేంద్ర, కొర్ర శ్రీను నాయక్, నర్సింహా మూర్తి, మాలకొండయ్య, జగన్ మోహన్ ప్రభాకర్, సాంబయ్య, అబ్రహం,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి

## రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ 100 సంవత్సరముల సందర్భంగా రక్తదానశి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ 100 సంవత్సరములు సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా పిడుగురాళ్ల నగరంలో సేవా భారతి, సక్షమ్ తలసీమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో తలసీమియా చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ శాఖమూరి బాజీ బాబు, శ్రీవివేకానంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నరసరావుపేట వారు పాల్గొన్నారు. ఆత్మకూరి నరసింహమూర్తి శ్రీ సాయి వృద్ధాశ్రమం అధ్యక్షులు స్వామి వివేకానంద జీవితం గురించి వివరిస్తూ.. స్వామి వివేకానంద (జననం: 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారు. అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా, గురువు శ్రీరామకృష్ణుడి ప్రభావంతో సన్యాసిగా మారి, వేదాంత, యోగ తత్వాలను పశ్చిమ దేశాలకు పరిచయం చేసి, రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లను స్థాపించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, తత్వవేత్త, సామాజిక సంస్కర్త. 1893 చికాగో ప్రపంచ మత సమ్మేళనంలో ఆయన ప్రసంగం హిందూమత ప్రతిష్టను పెంచి, ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఆయనను “దేశభక్తి గల సాధువు”గా నిలిపింది. బాల్యం, విద్య: చిన్ననాటి పేరు నరేన్. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికతపై ఆసక్తి ఉండేది. 1886లో సన్యాసిగా మారారు. గురువు శ్రీరామకృష్ణులు, 18 ఏళ్ల వయసులో శ్రీరామకృష్ణుడిని కలిసి ఆయనకు ప్రియమైన శిష్యుడిగా మారారు. గురువు మరణానంతరం, ఆయన బోధనలను వ్యాప్తి చేయాలని సంకల్పించారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో హిందూమత సార్వత్రికతను చాటారు. అమెరికా, యూరప్‌లో వేదాంత, యోగ తత్వాలను బోధించి, వేదాంత సొసైటీలను స్థాపించారు. “ప్రతి ఆత్మ దైవికమే, ఈ దైవత్వాన్ని వ్యక్తపరచడమే జీవిత లక్ష్యం” అని బోధించారు. 1897లో రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లను స్థాపించి, సామాజిక సేవ, మానవతావాదానికి ప్రాధాన్యత ఇచ్చారు. భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, హిందూమతానికి విశ్వమత హోదాను కల్పించారు. భారతదేశాన్ని ప్రేమించి, దేశ పునరుజ్జీవనాన్ని ఆశించి యువతకు స్ఫూర్తినిచ్చారు. ఆయన పుట్టినరోజు జనవరి 12 న భారతదేశంలో జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య బ్రహ్మ,, ఆర్.ఎం.పి సాంబశివరావు , ఆర్.ఎం.పి వెంకయ్య , డాక్టర్ రఘురాం , కాకుమాను జగన్, దేవరశెట్టి సీతారాం ప్రసాద్, యేలూరి మల్లికార్జున, ఆత్మకూరి రాంబాబు ఆర్‌ఎస్‌ఎస్ సక్షమ్, ఏబీవీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌ఎంలో సంక్రాంతి సంబరాలు ఉద్యోగులకు పలు రకాల క్రీడా పోటీలు







**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో సోమవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొని పండుగ శోభను ఇనుమడింప జేశారు. యూనివర్సిటీ హెచ్ ఆర్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సంబరాలకు డైరక్టర్ సామల ఐజక్ జిరార్డ్, అసిస్టెంట్ డైరెక్టర్ శివరంగన్ లు నేతృత్వం వహించారు. ఉద్యోగులకు ఉట్టి కొట్టుడు, పెన్సిల్ గేమ్, స్లైప్ రైటింగ్, చెరకు గడల విన్యాసపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన శ్రీపతి ఆంజనేయులు (ఉట్టికొట్టుడు), జ్ఞానేశ్వర్, సహదేవ్, నరేష్ (చె రకు గడ విన్యాసం) సుహారిక, రాధ, సరళ (పెన్సిల్ గేమ్), సందీష్, ప్రణిత్, రవి (బెలూన్ గేమ్)లకు డైరెక్టర్ ఐజక్, శివరణగన్లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక వ్యాఖ్యాతగా కమ్యూనికేషన్స్ మేనేజర్ వేణుగోపాల్ గంగిశెట్టి వ్యవహరించారు. ఈ పోటీలకు ముందు ఉద్యోగులందరూ కలసి సామూహిక విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్లు ఉద్యోగులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు.

# నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు




**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కార్యక్రమ సమన్వయకర్తగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా నరేష్ బాబు రేఖా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిర్మల ఫార్మసీ కళాశాల డీన్ డాక్టర్ యు స్పందన డీన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించిన మహానుభావుడు అని, యువత శారీరక, మానసిక, నైతిక వికాసంతో పాటు సేవా భావనను అలవరచుకుంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను గుర్తించి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి, అధ్యాపకులు పి. తేజ శ్రుతి, కె. ప్రియ ప్రశాంతి, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్తలు సి హెచ్. నాగేశ్వరావు, నివేదిత స్ఫూర్తి, కె. కీర్తి, కె. కరుణాకర్, ఎస్‌కే. ఆస్మా పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాసరావు పేట 9/1 లైన్లో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం వద్ద సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కార్య క్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు సాంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమాలు జరిగాయి. విచ్చేసిన అతిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. రంగవల్లుల వెలుగులలో చిన్నపిల్లల సాంప్రదాయ వస్త్రధారణలతో పిల్లల, పెద్దల కేరింతలతో సంక్రాంతి సంబరాలు రెండు రోజుల ముందుగానే శ్రీనివాసరావుపేటని పలకరించాయి. ఈకార్యక్రమానికి అతిధులుగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి, జనసేన అధికారిక ప్రతినిధి ఆళ్లహరి, టిడిపి 21వ డివిజన్ ప్రెసిడెంట్ చింతకాయల సాయి బిజెపి 7వ మండల అధ్యక్షులు బాబుఖాన్ బిజెపి రాష్ట్ర నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కొత్తూరు వెంకట సుబ్బారావు, పాలపాటి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, కొక్కెర శ్రీనివాసయాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వంగిపురపు విమలాదేవి, మంత్రి సుగుణ, మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారి, కోలా రేణుకాదేవి, శ్రీను నాయక్ ఇతర బిజెపి నాయకులు స్థానిక పెద్దలు, శ్రీనివాసరావుపేట ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మహిళామోర్చా నాయకురాలు జూపూడి దుర్గాభవాని నిర్వహించారు శ్రీనివాసరావు పేటలో ఇంత పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు జరగటం ఇదే మొదటిసారి అని, ఇకముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతి పట్ల మంత్రి లోకేష్ సంతాపం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మాజీమంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతి పట్ల మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ,విద్యా శాఖమంత్రి నారాలోకేష్ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోమవారం మంత్రి లోకేష్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరుగాంచిన మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ముక్కు సూటి, నిజాయితీకి మారుపేరైన సూర్యనారాయణ నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి అని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అప్పల సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు